## క్లుప్తంగా

### మద్యంసీసాలు స్వాధీనం



వంగర: స్వాధీనం చేసుకున్న మద్యంసీసాలను చూపిస్తున్న ఎస్ఐ జనార్దన్

సంతకవిటి: మండలంలోని రామారాయపురం జంక్షన్ వద్ద సిరిపురం గ్రామానికి చెందిన ఓ మహిళ అక్రమంగా తరలిస్తున్న 20 మద్యంసీసాలను శనివారం స్వాధీనం చేసుకున్నామని హెడ్ కానిస్టేబుల్ ఎస్.దుర్గాప్రసాదరావు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామన్నారు.
వంగర: మండల పరిధిలోని అరసాడ జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 10 మద్యంసీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వై.వి.జనార్దన్ శనివారం తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామభద్రపురం: స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలోని తారాపురం, రామభద్రపురం, మిర్తివలస, బూసాయవలస, ముచ్చర్లవలస, మామిడివలస, ఎస్.చింతలవలస, సోంపురం, కొట్టక్కి తదితర గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు ఏఈ శశిభూషణరావు ఓ ప్రకటనలో శనివారం వెల్లడించారు. అదనంగా ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

### తల్లి, కూతురు అదృశ్యంపై కేసు నమోదు

సంతకవిటి: మండల పరిధిలోని పొనుగుటివలస గ్రామానికి చెందిన తల్లి, కూతురు అదృశ్యంపై కేసు నమోదైనట్లు హెడ్‌కానిస్టేబుల్ ఎస్.దుర్గాప్రసాదరావు శనివారం తెలిపారు. సోమవారం తాను డ్యూటీకి వెళ్లి, వచ్చిన తర్వాత నుంచి తన భార్య, కూతురు కనిపించడం లేదని ఫిర్యాదులో భర్త తెలిపారన్నారు.

### ముమ్మరంగా వాహన తనిఖీలు

సంతకవిటి: ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. మండల కేంద్రానికి సమీపంలోని వైజ్ స్కూల్ వద్ద శనివారం వాహన తనిఖీలు చేపట్టిన ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం అక్రమంగా పరిమితికి మించి మద్యం, డబ్బు తరలించడం నేరమన్నారు.

### ఇసుక ట్రాక్టర్ల సీజ్

సంతకవిటి: మండల పరిధిలోని చిత్తారపురం సమీపంలోని నాగావళి నదీతీరం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 ట్రాక్టర్లను పట్టుకుని, సీజ్ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ ఎస్.దుర్గాప్రసాదరావు శనివారం తెలిపారు. ఎవరైనా ఎక్కడైనా అక్రమంగా ఇసుక తరలిస్తే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు.

### కోడూరు పుణ్యక్షేత్రంలో ప్రత్యేక ప్రార్థనలు

బాడంగి: మండలంలోని కోడూరు మేరీమాత పుణ్యక్షేత్రంలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతీ శనివారం ఇక్కడ జరిగే ప్రత్యేక ప్రార్థనలకు పరిసర ప్రాంతాలకు చెందిన చాలామంది విశ్వాసులు హాజరవుతారు. ఉదయం జరిగిన ప్రార్థనల్లో ఫాదర్ యుగల్‌కుమార్ ఏసుక్రీస్తు సందేశం చదివి, వినిపించారు. సర్వమానవాళి పాపపరిహారం కోసమే క్రీస్తు తన ప్రాణాన్ని త్యాగం చేశారని, ఆయన చూపిన సన్మార్గంలో అందరూ నడవాలని కోరారు.

### ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



వంగర: ఎన్నికల నిబంధనలు తెలియజేస్తున్న ట్రైనీ డీఎస్పీ మహేంద్ర

వంగర: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ట్రైనీ డీఎస్పీ ఎస్.మహేంద్ర ప్రజలను కోరారు. మండలంలోని తలగాం గ్రామంలో ఎన్నికల నియమావళిపై శనివారం అవగాహన కల్పించారు. ఎన్నికల వేళ ఎవరూ అవాంఛనీయ ఘటనలకు పాల్పడవద్దని, స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన వారు, గొడవలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజాం రూరల్ సీఐ ఎస్.శ్రీనివాస్, ఎస్ఐ వై.వి.జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.
బొబ్బిలి: మండలంలోని కోమటిపల్లిలో ఎన్నికల నిబంధనలు, ఓటు హక్కు వినియోగంపై శనివారం అవగాహన కల్పించారు. సీఐ ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ జి.లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో నెమలాం



రూ.40 లక్షలతో నెమలాంలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం



రూ.21.80 లక్షలతో నెమలాంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం



రూ.17.50 లక్షలతో నెమలాంలో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్



నెమలాంలో నిర్మించిన జగనన్న పాలవెల్లువ మహిళా డెయిరీ సహకార సంఘ భవనం



గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ కాలువ

కులం చూడం.. మతం చూడం.. పార్టీలు చూడం.. అర్హత ఉంటే చాలు.. సంక్షేమ పథకాలు అందిస్తాం.. అభివృద్ధి చేస్తామని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పదేపదే చెబుతున్న మాటలకు తెర్లాం మండలంలోని నెమలాం గ్రామపంచాయతీ సజీవసాక్ష్యంగా నిలుస్తోంది. ఇదే పంచాయతీలోని నెమలాం, ఆర్.గడబవలస గ్రామాలు టీడీపీ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై, అభివృద్ధిని నోచుకోలేదు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా గ్రామాలు సరికొత్త రూపును సంతరించుకున్నాయి. కొత్తగా నిర్మించిన సచివాలయ, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్ భవనాలతో పాటు సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం, నాడు–నేడు పేరిట పాఠశాలల అభివృద్ధితో అభివృద్ధి అంటే ఇది కదా అని గ్రామస్తులు అనుకునేలా జగనన్న సర్కారు చేసి, చూపించింది. అంతేకాకుండా అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగా సీఎం జగనే మళ్లీ మళ్లీ ఉండాలని గ్రామస్తులు కోరుకుంటుండడం విశేషం. –తెర్లాం



నెమలాంలోని వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌కు వెళ్లేందుకు నిర్మించిన సీసీ రోడ్డు



జల్‌జీవన్ మిషన్ పంచాయతీ నిధులతో నెమలాంలో నిర్మించిన ఇంటింటి కుళాయిలు



మనబడి నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలకు కొత్తరూపు

# టీడీపీని బ్యాన్ చేయండి.. వైఎస్సార్ సీపీని ఆదరించండి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



బొబ్బిలి: ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి, తదితరులు

బొబ్బిలి: రానున్న ఎన్నికల్లో టీడీపీని బ్యాన్ చేయాలని, వైఎస్సార్ సీపీని ఆదరించి, అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కోరారు. స్థానిక పట్టణంలోని 14వ వార్డులో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యేకు అక్కడి ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యేగా మరోసారి పోటీ చేస్తున్న తనను, ఎంపీగా మరోసారి పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ టీడీపీ కూటమి నాయకులు చెప్పే మాయమాటలు నమ్మవద్దన్నారు. పొరపాటున టీడీపీ వస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు ఏవీ ఉండవన్నారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే సీఎం జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ శంబంగి శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ శంబంగి వేణుగోపాలనాయుడు, పట్టణ ఇన్‌చార్జ్ రేజేటి ఈశ్వరరావు(విసు), మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, వైస్ చైర్మన్లు చెలికాని మురళీకృష్ణ, రమాదేవి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు, కౌన్సిలర్ సీర శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
బొబ్బిలి: పట్టణంలోని అప్పయ్యపేటకు చెందిన బెవర గోవిందరావు ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సమక్షంలో వైఎస్సార్ సీపీలో శనివారం చేరారు.



బొబ్బిలి: ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే శంబంగి సోదరుడు వేణుగోపాలనాయుడు

బొబ్బిలి: పట్టణ పరిధిలోని 1వ వార్డులో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, వైఎస్సార్ సీపీ విజయానికి మద్దతుగా ఎమ్మెల్యే శంబంగి సతీమణి చిన్నమ్మలు, మాజీ మున్సిపల్ చైర్మన్ తూముల అచ్యుతవల్లి, ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి, రానున్న ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, మళ్లీ వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.

**అన్న గెలుపు కోసం..**

బొబ్బిలి: ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు సోదరుడు, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శంబంగి వేణుగోపాలనాయుడు అన్నకు తనవంతు సాయంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి, తన అన్నకు ఓటు వేసి, గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే కుమారుడు శంబంగి శ్రీకాంత్, ఎమ్మెల్యే సతీమణి శంబంగి చిన్నమ్మలు సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొని, ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్నారు. రానున్న ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని కోరుతున్నారు.



ఎన్నికల ప్రచారంలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే శంబంగి కుమారుడు శ్రీకాంత్



బొబ్బిలి: ఎన్నికల ప్రచారంలో ఫ్యాన్ గుర్తును చూపిస్తున్న మహిళా నేతలు



బొబ్బిలి: ఎమ్మెల్యే శంబంగి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన బెవర గోవిందరావు

## వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలు చూపిస్తున్న వలంటీర్లు

రాజాం: మండలంలోని బొద్దాం గ్రామానికి చెందిన 21 మంది వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామ చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో వావిలపల్లి శ్రీనివాసరావుకు శనివారం అందజేశారు. వలంటీర్లుగా ఐదేళ్ల పాటు సేవలు అందించామని, వ్యక్తిగత కారణాలతోనే తామంతా రాజీనామా చేసినట్లు వారు తెలిపారు.
బొబ్బిలి: మండలంలోని పక్కి గ్రామానికి చెందిన 30 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారంతా తమ రాజీనామా పత్రాలను గ్రామ కార్యదర్శి పక్కి మధుసూదనరావుకు శనివారం అందజేశారు.

## ప్రలోభాలకు లొంగి మోసపోవద్దు



మాట్లాడుతున్న ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు

రామభద్రపురం: ఎన్నికల నేపథ్యంలో టీడీపీ కూటమి నాయకులు చేసే ప్రలోభాలకు లొంగి, మోసపోవద్దని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మణ్‌నాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడుతో కలిసి శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన ఈ ఐదేళ్లు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొంది, కేవలం ఎన్నికలప్పుడు స్వార్థ రాజకీయాల కోసం టీడీపీ కూటమి నేతలు ఇచ్చే తాయిలాలకు ఆశపడవద్దన్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు అమలుచేయడం సాధ్యం కాని హామీలను కూడా ఇచ్చేందుకు టీడీపీ కూటమి నేతలు సిద్ధమవుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టీడీపీకి ఓటేస్తే పథకాలన్నీ ఆగిపోతాయని, ఇప్పుడు జరుగుతున్న మంచి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. ఎమ్మెల్యేగా బరిలో ఉన్న శంబంగి వెంకట చినఅప్పలనాయుడును, ఎంపీగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌లను మళ్లీ గెలిపించి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బెల్లాన ప్రసాద్, పెంకి శేఖర్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు డర్రు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు విడిచిపెట్టండి

రాజాం సిటీ: మడ్డువలస కాలువ ద్వారా సాగునీటిని విడిచిపెట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. కాలువలో నీరు లేకపోవడంతో నీటి ఆధారంగా వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని పొనుగుటివలస, బిల్లాణి, తలతంపర గ్రామాల రైతులు వాపోతున్నారు. నీరు అందక 50 ఎకరాల్లో జొన్న పంట ఎండిపోతోందని, ఇలా అయితే తాము తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి, సాగునీరు పంటలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఎన్నికల్లో పీవోలు, ఏపీవోల పాత్రే కీలకం



పీవో సందేహాన్ని నివృత్తి చేస్తున్న జేసీ కార్తీక్

రాజాం సిటీ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పీవోలు, ఏపీవోల పాత్ర చాలా కీలకమని జేసీ కె.కార్తీక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల నిర్వహణపై పీవోలు, ఏపీవోలకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సామగ్రిని ముందుగానే చెక్ చేసుకోవాలని, పోలింగ్‌ను ఉదయం నుంచే ప్రారంభించాలని తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, అవకతవకలు జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. ఓటర్లకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించి, ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్వో ఎల్.జోసెఫ్, ఏఆర్వో రాజు, డీటీ ప్రకాష్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.
బొబ్బిలి: స్థానిక గొల్లపల్లి మున్సిపల్ హైస్కూల్‌లో పీవోలు, ఏపీవోలకు ఎన్నికల విధుల నిర్వహణపై శనివారం శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎస్‌డీసీ ప్రమీల శనివారం పరిశీలించి, పలు సూచనలు, సలహాలు చేశారు.

# వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్



రాజాం సిటీ: బొద్దాంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ విక్రాంత్, రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్ తదితరులు



రాజాం: పెనుబాకలో ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

రాజాం సిటీ: వైఎస్సార్ సీపీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమని, రానున్న ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, మళ్లీ వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ కోరారు. మండలంలోని బొద్దాం గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన వారికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన వారు ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. మనమంతా మరింత బాగుండాలంటే సీఎం జగనన్నను మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఎన్నికల వేళ టీడీపీ కూటమి నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న రాజేష్‌ను, ఎంపీగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని ఎమ్మెల్సీ కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీ నక్క వర్షిణి, సర్పంచ్ నక్క తవిటమ్మ తదితరులు పాల్గొన్నారు.
రాజాం: మండలంలోని పెనుబాక గ్రామంలో రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి, ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధిదారులు, పలు సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులను కలిసి, తనకు మద్దతు తెలిపి, ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాజాం రూరల్ అధ్యక్షుడు లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు బండి నర్సింహులు, సర్పంచ్ బండి బోడమ్మ, ఎంపీటీసీ బింగి కోటేశ్వరి, జేసీఎస్ కన్వీనర్ కామోదుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.
వంగర: మండలంలోని గీతనాపల్లి, శ్రీహరిపురం ఆర్అండ్ఆర్ కాలనీలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు తదితరులు శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టి, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్ సీపీని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నెయిగాపుల శివరామకృష్ణయ్య, శనపతి సత్యారావు, ఎంపీటీసీ కిమిడి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.
రేగిడి: మండలంలోని ఉప్పర్నాయుడువలస, చాటాయివలస గ్రామాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వావిలపల్లి జగన్మోహనరావు, తదితరులు కలిసి శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టి, వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తలే రాజేష్‌ను, ఎంపీగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ కింజరాపు సురేష్, సర్పంచ్‌లు కరణం గోవిందరావు, గార రమణ, సవళాపురపు రమేష్‌నాయుడు, ఎంపీటీసీ పొగిరి అప్పలనాయుడు పాల్గొన్నారు.
రేగిడి: మండలంలోని జోడుబందల గ్రామంలో వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు తదితరులు కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీని గెలిపించి, మరోసారి సీఎం జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కెల్ల మన్మథరావు, కర్రి జగదీష్, ఎంపీటీసీ పిల్లా గౌరునాయుడు తదితరులు పాల్గొన్నారు.



వంగర: గీతనాపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ తదితరులు



రేగిడి: చాటాయివలసలో ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ నేతలు